జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం 5-8-2025 పేజీలు : 9



డబల్ బెడ్ రూమ్ నిర్మాణంలో ఇల్లు కోల్పోయిన లబ్ధిదారులకు

# ఇల్లు మంజూరు చేయాలి

2

- భూ సేకరణ చేపట్టి 4000 మందికి ఇల్లు కేటాయించాం
- వివిధ దశల్లో ఉన్న 2000 ఇళ్లను కూల్చివేసి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం తెరపైకి తీసుకువచ్చారు
- మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

# జిల్లాలో బీజేపీ గాడిన పడేనా!

పెద్దపల్లి : భారతీయ జనతా పార్టీలో నెలకొన్న వర్గ విభేదాలు, నేతల ఒంటెత్తు పోకడలతో క్షేత్రస్థాయిలో ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు. కొంత కాలంగా రాష్ట్ర స్థాయి నాయకత్వం జిల్లాపై దృష్టి సారించక పోవడంతో ఇక్కడి పార్టీ నేతలది ఆడిందే ఆట, పాడిందే పాటలా మారిందనే అభిప్రాయం కార్యకర్తల్లో ఏర్పడింది. నెల రోజుల క్రితం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన ఎన్ రాంచందర్ రావుపై ఇక్కడి నాయకులు, కార్యకర్తలు పార్టీని గాడిన పెడతారనే ఆశలు పెంచుకున్నారు. మంగళవారం పెద్దపల్లి పట్టణంలో నిర్వహించనున్న బీజేపీ కార్యకర్తల సమ్మేళనానికి ఆయన హాజరవుతున్నారు. ఆయన రాక కోసం పార్టీ శ్రేణులు అన్ని ఏర్పాట్లు చేశారు. సుల్తానాబాద్‌లో ఆయనకు స్వాగతం పలికి పెద్దపల్లి వరకు బైక్ ర్యాలీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

మిగతా 9లో...







## నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ బ్యూరో, ఆగస్ట్ 04, (ప్రజాజ్యోతి):** జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. ప్రజావాణి అనంతరం జిల్లా అధికారుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 11న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో 1 నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తామని తెలిపారు.

మిగతా 4లో...



# అంతర్ జిల్లా ఘరానా దొంగ అరెస్ట్

**కరీంనగర్ క్రైం, ఆగస్టు 04 ,ప్రజాజ్యోతి:** తాళం వేసిన ఇండ్లనే టార్గెట్‌గా చేసుకొని వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా ఘరానా దొంగ టేకు చిరంజీవి (22)తో పాటు దొంగిలించిన సొత్తు కొనుగోలు చేసిన వ్యక్తిని కరీంనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు.

మిగతా 6లో...

- 18 తులాల బంగారం,164 తులాల వెండి - రూ.1,లక్ష నగదు స్వాధీనం

# డబుల్ బెడ్ రూమ్ నిర్మాణం లో ఇల్లు కోల్పోయిన లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేయాలి

**భూ సేకరణ చేపట్టి 4000 మందికి ఇల్లు కేటాయించాం**

**వివిధ దశల్లో ఉన్న 2000 ఇళ్లను కూల్చివేసి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం తెరపైకి తీసుకువచ్చారు**

**మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి**





**జగిత్యాల టౌన్,ఆగస్టు 04,(ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ నుండి మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కలెక్టరేట్ కు తరలివెళ్లారు.డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణంలో ఇల్లు కోల్పోయామని, తమని ఆదుకోవాలని నిరుపేదలు జీవన్ రెడ్డి కి లబ్ధిదారులు తమ గోడు వెళ్లబోసుకున్నారు.బిందెలతో నీళ్ళు మోసుకొని ఇల్లు నిర్మించుకున్నాం.కేసీఆర్ డబుల్ బెడ్రూమ్ ఇళ్లు వద్దు.మాకు ఇందిరమ్మ ఇళ్లే కావాలి.మా ఇల్లు మాకు కావాలి అని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మోర పెట్టుకున్నారు.డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణం లో ఇల్లు కోల్పోయిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు.లబ్ధిదారులకు గతంలో కేటాయించిన ఇందిరమ్మ ఇళ్ల పట్టాల కాగితాలు కలెక్టర్ కు అందజేశారు.అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ 2008 లో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు మంజూరు చేసిందని, డబుల్ బెడ్రూమ్ నిర్మాణం లో ఇల్లు కోల్పోయిన లబ్ధిదారులకు అందరికీ ఇల్లు మంజూరు చేయాలన్నారు.అర్హులందరికీ డబుల్ బెడ్రూమ్ ఇళ్ల మంజూరులో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.అర్హతకు అనుగుణంగా ఇల్లు మంజూరు చేయాలి.వివిధ దశల్లో ఉన్న 1611పరిశీలించి 52 కోట్లు అవసరం అవుతాయని నివేదిక ఇచ్చారని గుర్తు చేశారు.3500 ఇల్లు కేటాయించి రెండేళ్లు గడుస్తున్న కేవలం 500 మంది మాత్రమే ఇళ్లలోకి చేరారని, మిగిలిన వారు సైతం ఇళ్లలోకి వెళ్ళేందుకు గడువు విధించాలని కోరారు.పాఠశాల, ప్రార్థన మందిరాలు నిర్మించాలని సూచించారు.2008 లో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు మంజూరు చేసేందుకు ఇందిరమ్మ గృహ నిర్మాణం పథకం కింద రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా జగిత్యాల్ పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు భూసేకరణ చేపట్టి 4000 మందికి ఇల్లు కేటాయించినం.4000 మంది లబ్ధిదారులను ఎంపిక చేసిన ఇళ్ల లో వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం అప్పటి టీ ఆర్ ఎస్ ప్రభుత్వం నిర్మాణంలో ఉన్న ఇళ్లకు నిధులు కేటాయించకుండా ఇళ్లను నిలిపి వేశారు.ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తే కాంగ్రెస్ కు ఎక్కడ పేరు వస్తుందో అని వివిధ దశల్లో ఉన్న 2000 ఇళ్లను కూల్చివేసి, డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణం తెర పైకి తీసుకు వచ్చారు.ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం చేపట్టినం.డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇల్లు కూల్చివేయడం తో నిరాశ్రు లయ్యారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో నిరుపేదల్లో ఆశలు చిగురించాయి.డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణంలో ఇల్లు కోల్పోయామని, ఇళ్ల మంజూరి లో ప్రాధాన్యత ఇచ్చి, ఇల్లు కేటాయించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.ఇందిరమ్మ గృహ నిర్మాణం పథకంలో కేటాయించిన ఇళ్లలో 1611 ఇల్లు వివిధ దశల్లో ఉన్నాయి.ప్రభుత్వం విద్యుత్ సౌకర్యం, తాగునీటి సదుపాయం కోసం నిధులు కేటాయించింది డబుల్ బెడ్రూమ్ ఇళ్ల లో మౌలిక వసతుల కల్పనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తే ఇళ్ల నిర్మాణాలు పరిశీలించాలని కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేయగా, నిర్మాణాలు పూర్తి చేసేందుకు రూ.52 కోట్లు అవసరం అవుతాయని కలెక్టర్ పరిశీలించి నివేదిక సమర్పించారు.3500 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కేటాయించి 20 నెలలు గడుస్తున్నాయి.ఎన్నికలకు ముందుగా ఎంటువంటి మౌలిక వసతులు కల్పించకుండా ఇల్లు కేటాయించారు.సీఎం రేవంత్ రేవంత్ రెడ్డి మౌలిక వసతుల కల్పన కోసం నిధులు మంజూరు చేశారు.3000 మంది లబ్ధిదారులు ఇప్పటికీ ఇళ్లలోకి చేరాల్సిన అవసరం ఉంది.పాఠశాల , ప్రార్థన మందిరాలు ఏర్పాటు చేయాలి.తాత్కాలికంగా పాఠశాల, బస్తీ దవాఖాన ఏర్పాటు చేయాలి.ప్రార్థన మందిరాల కోసం దాదాపు 20 ఎకరాలు ఖాళీ స్థలం ఉంది. ఆలయ నిర్మాణం, మసీదు, చర్చ్ నిర్మాణానికి స్థలం కేటాయించాలి.అర్బన హౌసింగ్ కాలనీ లో పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయాలి.అర్బన్ హౌసింగ్ కాలనీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడంతో పాటు మౌలిక వసతుల కల్పన కు కృషి చేస్తామని కలెక్టర్ సానుకూలంగా స్పందించారనీ అన్నారు.ఇల్లు లేని ప్రతి నిరుపేద సొంత ఇంటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేస్తుంది అని జీవన్ రెడ్డి భరోసా ఇచ్చారు.

# వాసవి కన్యక పరమేశ్వరి మాత విగ్రహం పున:ప్రతిష్ఠ

**జగిత్యాల, ఆగస్టు 4, (ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణం లోని స్థానిక వాసవిమాత ఆలయంలో వాసవి కన్యక పరమేశ్వరి మాత విగ్రహము పున:ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా గురువుల ఆశీర్వాదాలతో పూజా కార్యక్రమాల నిర్వహించారు.దక్షిణామ్నాయ శృంగేరి జగద్గురు శంకరాచార్య భారతి తీర్థ మహాసన్నిదానం, జగద్గురు విధుశేఖర భారతి సన్నిదానము వారల దివ్యాశీస్సులతో, వారి ఆదేశానుసారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో గురువుల ఆశీస్సులతో దేవి (వాసవి కన్యక పరమేశ్వరి మాత) విగ్రహము పున:ప్రతిష్ఠ దేవతా (శివలింగం, వినాయక) విగ్రహాల నూతన ప్రతిష్టలో సోమవారం రోజు లక్ష్మీగణపతి హవనము, చండీహవనము, కళాపకర్షణ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ కార్యక్రమ అనంతరము అమ్మవారి ప్రసాదముగా అన్నప్రసాదము స్వీకరించి అమ్మవారి కృపాకటాక్షములు పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమములో అధ్యక్షులు, పట్టణ ఆర్యవైశ్య సంఘము, వాసవి మాత ఆలయ



కమిటి, పట్టణ ఆర్యవైశ్య మహిళా విభాగం, వాసవి సేవాదళ్, ఆర్యవైశ్య యువజన విభాగం, ఆర్యవైశ్య వాడకట్టు సంఘాలు, కార్యవర్గం భక్తులు, మాతలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

**తల్లిపాలు శిశువు కు జీవనాధారం, తల్లి ప్రేమకు ప్రతి రూపం**

**డాక్టర్ రాచకొండ శ్రీనివాస్ పిల్లల వైద్య నిపుణులు**



**జగిత్యాల, ఆగస్ట్04,(ప్రజాజ్యోతి):** ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుండి 7 వరకు నిర్వహించే "ప్రపంచ తల్లిపాల వారోత్సవం" మనకు ఒక గొప్ప సందేశాన్ని ఇస్తుంది ు తల్లిపాలు అనేవి కేవలం ఆహారం మాత్రమే కాదు, శిశువు జీవితానికి భద్రతా కవచం, తల్లి ప్రేమకు ప్రతీక, ప్రకృతి ప్రసాదించిన అమూల్య వరం. ఆధునిక వైద్య శాస్త్రం, పురాతన ఆయుర్వేద గ్రంథాలు, సనాతన ధర్మం ు అన్నీ ఒకే స్వరంలో తల్లిపాల ప్రాముఖ్యతను ప్రకటించాయి. తల్లిపాలు శిశువుకు పూర్తి పౌష్టికాహారం అందించడమే కాకుండా, భవిష్యత్తులో అనేక రకాల వ్యాధుల నుండి రక్షణనిస్తాయి. మొదటి ఆరు నెలలు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ, భారత ఆరోగ్య మంత్రిత్వ శాఖ కూడా సిఫారసు చేస్తోంది. ఈ ఆరు నెలలు శిశువు శారీరక, మానసిక, మేధో వికాసానికి పునాది.శిశువు పుట్టిన వెంటనే వచ్చే పసుపు రంగు పాలు ు కోలాస్ట్రం ు బిడ్డ జీవితంలో మొదటి ఔషధం. ఇందులో ఉన్న ప్రతిరక్షకాలు బిడ్డ రోగనిరోధక శక్తిని అనేక రెట్లు పెంచుతాయి. ఈ పాలు శిశువును వైరస్, బ్యాక్టీరియా వంటి సంక్రమణల నుండి కాపాడుతాయి. తల్లిపాలు తాగిన పిల్లలకు ఆస్తమా, అలర్జీలు, చెవి ఇన్ఫెక్షన్లు, జీర్ణ సమస్యలు తక్కువగా వస్తాయి. పెద్దయ్యాక మధుమేహం, అధిక రక్తపోటు, స్థూలకాయం వచ్చే అవకాశాలు కూడా తగ్గుతాయి. తల్లిపాలు కేవలం శారీరక ఆరోగ్యాన్ని కాకుండా, బిడ్డ బుద్ధి, జ్ఞాపకశక్తి, ఆలోచన శక్తిని పెంపొందిస్తాయి. తల్లి ఒడిలో పాలుతాగే ఆ క్షణాలు, శిశువు భావజాల వికాసానికి, తల్లితో అనుబంధానికి జీవితాంతం నిలిచే పునాది వేస్తాయి.తల్లికి కూడా బ్రెస్ట్ ఫీడింగ్ అనేక ప్రయోజనాలు కలిగిస్తుంది. ప్రసవానంతర రక్తస్రావం తగ్గడం, గర్భాశయం తిరిగి సాధారణ స్థితికి రావడం, అదనపు బరువు తగ్గడం, రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్ వంటి వ్యాధుల రిస్క్ తగ్గడం ు ఇవన్నీ తల్లిపాలు ఇవ్వడం వల్ల కలిగే లాభాలు. అంతేకాకుండా, తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లిలో మానసిక ప్రశాంతత పెరుగుతుంది.ప్రసవం జరిగిన వెంటనే ు సాధ్యమైనంత త్వరగా ు బిడ్డకు పాలివ్వడం అత్యంత ముఖ్యం. సాధారణ కాన్పు అయితే ఒకటి రెండు గంటల్లో, సిజేరియన్ అయితే నొప్పి తగ్గిన నాలుగు ఐదు గంటల్లోపే తల్లి పాలు ఇవ్వాలి. మొదటి ముప్పై నుండి అరవై నిమిషాలు శిశువు చురుకుగా పాలు తాగే సమయం. ఈ సమయంలో పాలు ఇవ్వడం వల్ల కోలాస్ట్రం బిడ్డకు చేరుతుంది. పాలివ్వడం క్రమం తప్పకుండా ు ప్రతి రెండు మూడు గంటలకు ఒకసారి ు జరగాలి. బిడ్డ గాఢ నిద్రలో ఉన్నా నాలుగు గంటలకు మించి వదిలేయకూడదు. పాలు తాగిన తర్వాత బిడ్డను భుజంపై పెట్టి మెల్లగా జోకొడితే వాంతులు రావడం నివారించవచ్చు.కొన్ని అపోహలు ు ఉదాహరణకు, తల్లి అనారోగ్యంగా ఉంటే పాలు ఇవ్వకూడదని, లేదా ఆవు/గేదె పాలు తాగించడం మంచిదని ు సమాజంలో ఇంకా ఉన్నాయి. ఇవి శిశువుకు హానికరం. ఆవు/గేదె పాలు ఎక్కువ అలర్జీ సమస్యలకు దారితీస్తాయి. గర్భధారణలోనే ు ముఖ్యంగా మొదటి సంతానం కలిగే మహిళలకు ు పాలివ్వడం గురించి అవగాహన కల్పించాలి. నిపుల్ లోపలికి వంగిన సమస్యలు ఉంటే ముందుగానే వైద్యుల సలహా తీసుకోవాలి. తగిన ఆహారం, నీరు, నిద్ర ు ఇవన్నీ తల్లికి అవసరం.తల్లిపాలు అనేవి కోట్ల రూపాయలకూ కొనలేని, ఎలాంటి పరిశ్రమ తయారు చేయలేని ప్రకృతి ప్రసాదం. ఆధునిక సమాజంలో ఉద్యోగాలు, బిజీ జీవిత శైలి కారణంగా కొన్ని తల్లులు పాలు ఇవ్వడం తగ్గిస్తున్నాయి. ఇది శిశువుకు అన్యాయం, తల్లికి నష్టం. తల్లిపాలు ఇవ్వడం అనేది తల్లి, శిశువు, సమాజం ు మూడింటి ఆరోగ్యానికి పెట్టుబడి. మనం తల్లిపాలను నిర్లక్ష్యం చేయకుండా, ప్రతి శిశువుకు ఆ హక్కు కల్పించాలి.తల్లిపాలు కేవలం ఆహారం కాదు ు అవి తల్లి గుండె చప్పుడు, ప్రేమ, స్నేహం, రక్షణ. ప్రతి తల్లి, ప్రతి కుటుంబం, ప్రతి సమాజం ఈ సత్యాన్ని గుర్తుంచుకోవాలి. ఈ ప్రపంచ తల్లిపాల వారోత్సవం సందర్భంగా మన ప్రతిజ్ఞ "తల్లిపాలను కాపాడుకుందాం, ప్రోత్సహిద్దాం, ప్రతి బిడ్డకు అందిద్దాం."

# నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ బ్యూరో, ఆగస్ట్ 04, (ప్రజాజ్యోతి):** జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. ప్రజావాణి అనంతరం జిల్లా అధికారుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 11న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో 1 నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తామని తెలిపారు. జిల్లా విద్యాధికారి, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా వైద్యాధికారి, ఇంటర్మీడియట్ అధికారి సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. నులిపురుగుల ప్రభావం, వ్యాధి లక్షణాలు, నివారణ తదితర వివరాలను తెలిపే పిపిటిని పాఠశాలల్లో ప్రదర్శించాలని ఆదేశించారు. పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు.జిల్లాలోని అన్ని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులను కూర్చోబెట్టేందుకు బెంచీలు లేదా మ్యాట్లను ఉపయోగించాలని అన్నారు. ఏ పాఠశాలలోనూ బెంచీలు, ఫర్నిచర్ ను వృధాగా ఉంచరాదని ఆదేశించారు. పాఠశాలల్లో ఫర్నిచర్ అధికంగా ఉంటే విద్యాధికారుల దృష్టికి తీసుకురావాలని, వారు మరో పాఠశాలకు కేటాయిస్తారని తెలిపారు. ఐసిడిఎస్ సూపర్వైజర్లు, సిడిపిఓలు అంగన్వాడీలను పర్యవేక్షించాలని, పర్యవేక్షణ లోపం ఉంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో చేపడుతున్న ఇండ్ల నిర్మాణాలను ఆన్లైన్లో నమోదు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖలు ఇచ్చిన టార్గెట్ ని పూర్తి చేయాలని అన్నారు.


**ప్రజావాణికి 290 దరఖాస్తులు:** సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణికి 290 దరఖాస్తులు వచ్చాయి. అర్జీదారుల నుండి దరఖాస్తుల స్వీకరించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వాటి పరిష్కారం కోసం జిల్లా అధికారులకు బదిలీ చేశారు. వివిధ విభాగాల వారీగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులపై సమీక్షించారు. పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

**విద్యార్థుల ఆర్ట్ క్రాఫ్ట్ మేళా సందర్శన:** జిల్లాలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లోని విద్యార్థులు తయారుచేసిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ మేళాను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ సందర్శించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తయారుచేసిన క్రాఫ్ట్స్ ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని అన్నారు. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన రాఖీలను కలెక్టర్ కు కట్టారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ పాల్గొన్నారు.

# కేటీఆర్ సేన గ్రామ కమిటీ ఏర్పాటు

**అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది...... కేటీఆర్ సేన మండల అధ్యక్షుడు భాస్కర్**

**తంగళ్ళపల్లి, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి):** తంగళ్లపల్లి మండలం నేరెళ్ళ గ్రామం లో కేటీఆర్ సేన గ్రామ శాఖ అధ్యక్షునిగా నమిలికొండ అనిల్ ని ఎన్నుకున్నారు ఈ సందర్భంగా భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలు , అబద్ధపు హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హామీలు అమలయ్యే వరకు పోరాటం చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలలో ఆదరణ కరువయ్యే సుప్రీం కోర్టు చెప్పిన ఇంకా ఎలక్షన్ నోటిఫికేషన్ జాప్యం చేస్తున్నరని , బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు అందరూ ఎపుడూ ఎలక్షన్ పెట్టిన సిద్ధం గా ఉన్నారని కచ్చితంగా అధికారం లోకి రాబోయేది బి ఆర్ ఎస్ పార్టీ నే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కోడూరి శ్రీనివాస్,సీనియర్ నాయకులు చంద్రావు,కోలా గోపాల్, మాజీ ఎంపీటీసీ మీసాల కృష్ణ, కలకుంట్ల వెంకట్రావు,




యువనాయకులు బంటు రావి,దాసరి రాజు, సంతోష్, జాన్, వంశీ,మహేష్,భాస్కర్, కొమురయ్య,నితిన్,విజయ్,వినోద్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి డ్యూటీ మీట్‌లో బంగారు పతకం సాధించిన సింబాకు సిపి అభినందనలు

**రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పోలీస్ డాగ్ గా రామగుండం పోలీస్ కమీషనరేట్ నార్కోటిక్ డాగ్ “సింబా” ఎంపిక**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి ఆగస్టు 4:** వరంగల్ జిల్లా మమునూరు పిటిసిలో జరిగిన తెలంగాణ రాష్ట్ర రెండవ పోలీస్ డ్యూటీ మీట్ లో కాళేశ్వరం జోన్ నుండి నార్కోటిక్ డాగ్ విభాగం పోటీలో పాల్గొనీ గంజాయి, మత్తు పదార్థాలను గుర్తించడం లో పోలీసు జాగిలం సింబా, డాగ్ హ్యాండ్లర్ ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ ఎం. వేణుగోపాల్ కృష్ణ గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. అదేవిదంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పోలీస్ డాగ్ గా “సింబా”ఎంపిక కావడం జరిగింది. సోమవారం రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తమ కార్యాలయం లో నార్కోటిక్ డాగ్ సింబా, డాగ్ హాండ్లర్ ను అభినందనచడం జరిగింది. 2026 సంవత్సరం ఫిబ్రవరిలో పూణేలో జరిగే నేషనల్ పోలీసు డ్యూటీ మీట్ లో పాల్గొని మరిన్ని పతకాలు సాధించాలని తెలంగాణ రాష్ట్రానికి, రామగుండం పోలీస్ కమీషనరేట్ కి మంచి పేరు తీసుకు రావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్ ఐపీఎస్., పెద్దపల్లి డిసిపి పి. కరుణాకర్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్, ఆర్ ఐ లు దామోదర్, శ్రీనివాస్, వామనమూర్తి సంపత్, మల్లేశం, పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి యంత్ర ప్రతిష్ఠ





**కోనరావుపేట: ఆగస్టు.4(ప్రజా జ్యోతి):** కొలనూరు గ్రామంలో గ్రామ దేవత పోచమ్మ తల్లి యంత్ర ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో వీరవేణి తిరుపతి గణేష్ సతీష్ గౌడ్ అనంతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# గంజాయి అమ్ముతున్న ఇద్దరు పై కేసు నమోదు,రిమాండ్



**తంగళ్ళపల్లి ,ఆగస్టు 4 (ప్రజా జ్యోతి):** తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో మీడియా సమావేశం నిర్వహించిన రూరల్ సీఐ కె. మొగిలి. ఈ సందర్భంగా వారు తెలిపిన వివరాల ప్రకారం, నిన్న తంగళ్ళపల్లి ఎస్ఐ ఎం.ఉపేంద్ర చారి కి వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు తన సిబ్బంది యుక్తంగా తంగళ్ళపల్లి గ్రామ శివారు వద్ద గల స్మశాన వాటిక కు వెళ్లగా అక్కడ ఇద్దరు వ్యక్తులు గంజాయి అమ్ముతుండగా వారిని పట్టుకుని విచారించగా వారి పేర్లు ఎండి సాదిక్, ముస్లిం, గ్రామం బద్దెనపల్లి, తంగళ్ళపల్లి రాజేష్, కులం అవుసుల, గ్రామం బద్దెనపల్లి కి చెందిన వారిని పట్టుకొని విచారించి, వీరు గత కొంతకాలంగా తంగళ్ళపల్లి చుట్టుపక్కల గ్రామాలలో గంజాయి తాగేవారికి అమ్ముతున్నట్లుగా తెలిసిందన్నారు. ప్రస్తుతం వీరి ఇద్దరు వద్ద నుండి 120 గ్రాములు గంజాయిని స్వాధీనం చేసుకొని వారిని అరెస్టు చేసి కేసు నమోదు చేయడం జరిగిందని, విచారణ అనంతరం ఇద్దరు నేరస్తులను సిఐ , సిరిసిల్ల కోర్టుకు రిమాండ్ కు పంపించడం జరిగిందని ఈ సందర్భంగా సిఐ గంజాయి కేసులో నిందితులను చాకచక్యంగా వ్యవహరించి పట్టుకున్న తంగళ్ళపల్లి ఎస్ఐ ని, ఏఎస్ఐ ఆర్ రవీందర్ ను కానిస్టేబుల్స్ అయినా నరేందర్, ప్రశాంత్, శ్రీకాంత్, సందీప్, అబ్బాస్ అలీ, రామ్మోహన్ ,లను ఈ సందర్భంగా అభినందించారు.తంగళ్ళపల్లి మండలంలో ఎవరైనా గంజాయి సేవించిన లేదా గంజాయిని విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా గంజాయి సేవించిన విక్రయించిన వారి వివరాలను ప్రజలు, మా పోలీసు వారికి సమాచారం ఇవ్వాల్సిందిగా కోరారు.

# స్వచ్ఛత హరిత పాఠశాల ర్యాంకింగ్ కు యూనిసెఫ్ సహకారం అవసరం

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ బ్యూరో, ఆగస్ట్ 04,(ప్రజాజ్యోతి):** జిల్లాలో స్వచ్ఛత హరిత పాఠశాలల ర్యాంకింగ్, పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి యూనిసెఫ్ సహకారం అవసరమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.సోమవారం కలెక్టర్ చాంబర్లో యూనిసెఫ్ బృందంతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం, సుస్థిర పారిశుధ్యం, పరిశుభ్రత తదితర అంశాలతో పాటు జాతీయస్థాయిలో స్వచ్ఛత హరిత పాఠశాలల ర్యాంకింగ్ మెరుగుపరిచేందుకు సహకారం అవసరమని అన్నారు. జిల్లాలో విద్య, వైద్యం, అంగన్వాడి శాఖలలో చేపట్టబోయే సేవా కార్యక్రమాలకు యూనిసెఫ్ సహకారం ఉంటుందని బృందం సభ్యులు తెలిపారు.జిల్లాలో యూనిసెఫ్ సహకారంతో చేపట్టిన పారిశుధ్య కార్మికుల సంక్షేమ కార్యక్రమాలను గురించి ఇటీవల భువనేశ్వర్ లో జరిగిన జాతీయ స్థాయి వర్క్ షాప్ లో జిల్లా కలెక్టర్ వివరించినందున కలెక్టర్ ను యూనిసెఫ్ బృందం సన్మానించింది.ఈ సమావేశంలో యూనిసెఫ్ వాష్ స్పెషలిస్ట్ వెంకటేష్, ఫణీంద్ర, జిల్లా సమన్వయకర్త కిషన్ స్వామి, స్వచ్ఛభారత్ సమన్వయకర్తలు రమేష్, వేణు పాల్గొన్నారు.

# బీజేపి తోనే గ్రామాల అభివృద్ధి

**కోనరావుపేట:ఆగస్టు.4(ప్రజాజ్యోతి):**బీజేపీ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని బీజేపీ మండల అధ్యక్షుడు మిర్యాల్కర్ బాలాజీ పేర్కొన్నారు. కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా



ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేశారు కేంద్రంలో మోడీ ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. మోడీ పాలనలో దేశం సుభిక్షంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలతోనే గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయి అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బిజెపి అధికారమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి దడిగే గంగయ్య గ్రామ శాఖ బూతు అధ్యక్షులు కొమ్ము తిరుపతి మల్లవేని విజయ్ సీనియర్ నాయకులు దాసరి దేవరాజ్ గుర్రం బాలయ్య ఆసరి రాజ్ కుమార్ అనిల్ శ్రీకాంత్ మనీ సాయి హరికృష్ణ మనోజ్ వంశీ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల దొంగలు అరెస్టు



**కోనరావుపేట:ఆగస్టు.4(ప్రజా జ్యోతి):**
నిజామాబాద్ గ్రామ శివారులో ఎస్ఐ కే ప్రశాంత్ రెడ్డి తన సిబ్బందితో కలిసి సోమవారం రోజున మధ్యాహ్నం 2 గంటలకు వాహనాలు తనిఖీ చేస్తుండగా బెజ్జంకి మండలం కల్లేపల్లి గ్రామానికి చెందిన బండి అశోక్ తండ్రి రాజయ్య, కెంగర్ల చందు తండ్రి ఎల్లయ్య ఇద్దరు వ్యక్తులు ప్యాషన్ ప్రో బైక్ పై అనుమానాస్పదంగా రావడంతో ఎస్ఐ వారిని పట్టుకొని విచారించగ, వారు ఇల్లంతకుంట, చందుర్తి మరియు కోనరావుపేట పోలీసు స్టేషన్ ల పరిధిలో దొంగతనం చేసినట్టుగా ఒప్పుకున్నారని. వారి వద్ద నుండి ఒక ద్విచక్రవాహనం, %ూూ10 ూూ% 2910 మరియు 48 వేల విలువగల రెండు గొర్రెలు, రెండు గొర్రె పిల్లలు, ఒక పొట్టేలును దొంగతనం చేశారనీ వాటిని పట్టుకొని స్వాధీనం పరుచుకున్నామని మిగిలిన గొర్రెలను బెజ్జంకి గ్రామానికి చెందిన పత్రి నరసింహులు కు యాభై వేలకు అమ్మినారని అట్టి రూపాయలు వారి జల్సాలకు వాడుకున్నారని తెలిపారు ఇట్టి దొంగతనం కేసులో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ. కె ప్రశాంత్ రెడ్డి ని కానిస్టేబుళ్లు రవి, విశాల్, జగన్ లను సి ఐ వెంకటేశ్వర్లు అభినంధించరు.

# సిరిసేడు లో సీజనల్ మెడికల్ క్యాంపు

**ఇల్లందకుంట,ఆగస్టు04 ( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సిరిసేడు లో సీజనల్ మెడికల్ క్యాంపు నిర్వహించారు.. మెడికల్ క్యాంపు లో భాగంగా ఇండ్లలోకి వెళ్లి ఫీవర్ సర్వే చేశారు.. నీరు నిల్వ లేకుండా డబ్బాలు కూలర్లు



కుండలు సీసాలు శుభ్రం చేయాలని అన్నారు. నీరు నిల్వ ఉంటే లార్వా తోక పురుగులు,దోమగా మారి డెంగ్యూగా, మలేరియా, చికెన్ గున్యా వ్యాప్తి చెందే అవకాశం ఉందని అవగాహన కల్పించారు. గర్భిణీలకు నార్మల్ డెలివరీ ప్రాముఖ్యతను, గర్భిణీలకు, కుటుంబ సభ్యులకు వివరించారు..ఈ కార్యక్రమంలో పి.హెచ్.సి వైద్యులు డాక్టర్ తులసీదాస్, సిహెచ్ఓ శ్యామల, ఏఎన్ఎం సత్య, రజిత, మానస, ఆశాలు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ జన్మదిన వేడుకలు

**జమ్మికుంట, ఆగస్టు04 ( ప్రజాజ్యోతి ):**
కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్ జన్మదిన వేడుకలు జమ్మికుంట పట్టణం తోపాటు ఇల్లందకుంట మండల కేంద్రంలో యూత్ నాయకులు అట్టహాసంగా నిర్వహించారు. పట్టణంలోని శివాలయంలో అన్నదానం నిర్వహించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.. అనంతరం గాంధీ చౌరస్తాలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు జెకె, జానీ, అఖిల్ గౌడ్, కొమ్ము నరేష్ మాట్లాడుతూ... మండలంలోని విలాసాగర్ గ్రామంలో ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన పింగిలి రమేష్ తన రాజకీయ ప్రస్థానాన్ని అప్పటి మాజీ మంత్రి టిడిపి నేత ముద్దసాని దామోదర్ రెడ్డి హయాంలో రాజకీయాల్లోకి వచ్చాడని తెలిపారు. అప్పటినుండి తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టిన రమేష్ అతి చిన్న వయసులోనే విలాసాగర్ గ్రామ సర్పంచ్ గా గెలిచి తన సేవలను అందించారు. అనంతరం తెలంగాణ ఉద్యమ సమయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరి జమ్మికుంట మండల అధ్యక్షుడిగా పనిచేస్తూనే జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నియమితులై రైతులకు కార్మికులకు తన సేవలను అందించి మంచి పేరు తెచ్చుకున్నారని తెలిపారు. అనంతరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా



డిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ గా తన సేవలను అందిస్తూ వస్తున్నారని రాబోయే రోజుల్లో రమేష్ మరిన్ని ఉన్నతమైన పదవులు పొంది ముందుకు సాగాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. నిస్వార్థ సేవకుడిగా పేరుపొందిన రమేష్ అన్ని తరాల వారితో అన్ని వర్గాల వారితో సత్సంబంధాలు కలిగి ఉన్నాడని అన్నా అని పిలిస్తే పలికే మనస్తత్వం రమేష్ కు ఉన్నదని వారు అన్నారు. భవిష్యత్తులో పింగిలి రమేష్ కు అండగా నిలబడి వారి రాజకీయ ప్రయాణంలో అండగా నిలుస్తామని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జవ్వాజి అనిల్, వజపల్లి రాజు, అర్జున్, ఎం రవీందర్రావు తో పాటు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# సైనిక్ స్కూల్ ను సందర్శించిన కార్యదర్శి

**చొప్పదండి, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి):**
తెలంగాణ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి అలుగు వర్షిణి శనివారం రాత్రి ఆకస్మికంగా చొప్పదండి మండలం రుక్మాపూర్ సైనిక్ స్కూల్ నుసందర్శించారు.రాత్రి బస చేసి ఆదివారం ఎన్ డి ఏ,ఎన్ ఏ శిక్షణలోభాగంగా విద్యార్థుల వ్యాయామము, యోగ, డ్రిల్, రన్నింగ్, వివిధ క్రీడాంశాలను పరిశీలించారు. కోచ్ లు, ఆర్మీ సిబ్బంది తో మాట్లాడి వివరాలు తెలిసికొని తగిన సూచనలిచ్చారు. విద్యార్థులు రాబోయే ఎన్డీఏ, జేఈఈ పరీక్షల్లో రాణించే విధంగా కాడేట్లను సన్నద్ధం చేయాలని ఆదేశించారు. ప్రత్యేక అధికారి ఎం. భీమయ్య, ప్రిన్సిపాల్ జి. కాళహస్తి, వైస్ ప్రిన్సిపాల్ కె. శ్రీనివాస్, సి.హెచ్.



ప్రమోద్, సూపరింటెండెంట్ జె.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏబూసి శ్రీనివాస్ కి ఘనంగా సన్మానం

**మున్నూరు కాపులకు మంత్రి పదవి ఇవ్వాలి**

**మున్నూరు కాపులు రాజకీయంగా ఎదగాలి**

**మున్నూరు కాపు సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు ఏబూసి శ్రీనివాస్**



**జమ్మికుంట,ఆగస్టు04( ప్రజాజ్యోతి ):**
మున్నూరు కాపులకు రాష్ట్ర మంత్రివర్గంలో మంత్రి పదవి ఇవ్వాలని ,మున్నూరు కాపులు విద్య ,ఉద్యోగ, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ,ఆవశ్యకత ఎంతైనా ఉందని మున్నూరుకాపు సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు ఏ బూసి శ్రీనివాస్ అన్నారు. ఇటీవల మున్నూరు కాపు సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులుగా ఏ బూసి శ్రీనివాస్ ఎన్నిక కాగా, సోమవారం మండల కేంద్రంలో ఆ సంఘం నాయకులు ఏ బూసి శ్రీనివాస్ ను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపు కులస్తుల సంఖ్య ప్రభుత్వ లెక్కల ప్రకారం మిగతా కులాలతో పోలిస్తే అత్యధికంగా ఉందన్నారు. అయినా అన్ని రాజకీయ పార్టీలు రాజకీయంగా చిన్న చూపు చూడడం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంఖ్యాపరంగా తమకు రాజకీయంగా నామినేటెడ్ పదవులు ఇవ్వాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తప్పకుండా అన్ని పార్టీలు మున్నూరు కాపు కులస్తులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మున్నూరు కాపులు తమ పేరు చివరన పటేల్ అని పెట్టుకోవాలన్నారు. మున్నూరు కాపులు అందరూ ఐకమత్యంతో ఉంటే తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంక్షేమ సంఘం నాయకులు ఏ బూసి రమేష్, పొనగంటి కుమారస్వామి, ఏ బూసి రాజు, పొనగంటి శ్రీధర్, ఏ బూసి శ్రీనివాస్, హను మాండ్ల రమేష్, ఏ బూసి శ్రీనివాస్ పల్లె, ఏ బూసి విశ్వంధర్, సకినేపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మహా సంపర్క్ అభియాన్ తో ఇంటింటికి బిజెపి నేతల కరపత్రాల పంపిణీ

**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 4: (ప్రజా జ్యోతి):** బిజెపి మహా సంపర్క్ అభియాన్ లో భాగంగ ఎల్లారెడ్డిపేట మండలం రా గొల్లపల్లి గ్రామంలో 29వ బూతు అధ్యక్షుడు పొన్నాల వెంకటేష్ మరియు 28వ బూత్ తేజశ్రీ,27బూత్ దాసరి పవన్,26 వ బూత్ ఆకుల సాగర్ ఆధ్వర్యంలో ఇంటింటికి బిజెపి, ప్రతి ఇంటికి బూత్ అధ్యక్షుడు వెళ్ళి ప్రధాని నరేంద్ర మోదీ చేసిన అభివృద్ధినీ వివరిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజలకు వివరించివారి ఆశీర్వాదం తీసుకునేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందనీ బీజేపీ మండల అధ్యక్షుడు రేపాక రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేంద్ర మోడీ గారు చేపట్టిన సంక్షేమ పథకాలు రైతు సంక్షేమ ము,నారీ శక్తికి కొత్త ఉత్తేజం 33శాతం రిజర్వేషన్ల కల్పన, మధ్యతరగతికి జీవన సులభతరం, 12.750 లక్షల వరకు ఆదాయపై సున్నా ఆదాయపన్ను, అందరికీ అందుబాటులో ఆరోగ్యం, ఆయుష్మాన్ భారత్, దేశ భద్రతకే తొలి ప్రాధాన్యత, ప్రపంచ ఆర్థిక శక్తి, భారతదేశ సాంకేతిక యుగం, పర్యావరణ, సుస్థిర అభివృద్ధి పాలన, పేదలకు ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ యోజన, పీఎం కిసాన్ యోజన, బేటి బచావో బేటి పడావో, సుకన్య సమృద్ధి యోజన, వంటి సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి దేశ



ప్రజలందరికీ బిజెపి ప్రభుత్వం మేలు చేస్తుందని వివరిస్తూప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు రేపాక రామచంద్ర రెడ్డి తో పాటుమహిళా మోర్చా అధ్యక్షురాలు దాసరి పూర్ణిమ,ప్రధాన కార్యదర్శి దాసరి గణేష్, జిల్లా కిషన్ మోర్చా ఉపాధ్యక్షులు పిట్ల శ్రీశైలం, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మాలోత్ కిరణ్ నాయక్ ,మండల ఉపాధ్యక్షులు మల్లారపు మహేశ్, ఎల్లారెడ్డిపేట పట్టణ అధ్యక్షులు గంట బాలకృష్ణ, ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మూడవత్ రవి నాయక్, దండు నవీన్, బూత్ కమిటీ సభ్యులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు కు భూమి పూజ

**సబ్బండ వర్గాలకు సముచిత న్యాయం..ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యం:మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్**

**తంగళ్ళపల్లి ఆగస్టు 4 (ప్రజా జ్యోతి):** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్లు కు భూమి పూజ కార్యక్రమం చేసిన లబ్ధిదారులు కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ మాట్లాడుతూప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా పాలన సాగుతుందన్నరు,అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయన్నారు,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదల సొంతింటి కలను నిజం చేస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోనీ కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు.ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిన జిల్లా ఇంచార్జ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి లకు లబ్ధిదారుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాం అన్నారు,లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను చేపట్టి పనులను



వేగవంతం చేసి ఇందిరమ్మ ఇంటి కలను సాకారం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాపెల్లి ఆనందం, మాజీ ఉప సర్పంచ్ పెద్దూరి తిరుపతి, కాంగ్రెస్ నాయకులు ఇటుకల మహేందర్, హౌసింగ్ ఏఈ అబ్దుల్ హమీద్, తదితరులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తును నిర్ణయించే యువత మారకద్రవ్యాలకు అలవాటు వడద్దు.

**-వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించాలి**

**-నియమాలు పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవు.. ఎస్సై గోపతి నరేష్.**

**ముత్తారం ఆగస్టు ,04 ప్రజా జ్యోతిః** మండల కేంద్రంలోని చౌరస్తాలో ఎస్ఐ గోపతి నరేష్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ గోపతి నరేష్ ప్రజలతో మాట్లాడుతూ గ్రామం లో ఉన్న శాంతి భద్రతల గురించి మాట్లాడుతూ ప్రజలకు అత్యవసర సమయం లో పోలీస్ సహాయం పొందాలని భావించినప్పుడు డయల్ 100 కు కాల్ చేయలని దగ్గరలో ఉన్న బ్లూ కొల్ట్స్ సిబ్బంది నిమిషాల వ్యవధి లోని వచ్చి తగు చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. వాహన దారులు తప్పని సరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు. రోడ్డు సేఫ్టీ నియమాలు పాటించకపోవడం వల్ల చాలా మంది ప్రాణాలు కోల్పోయి కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారు అని అన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే 1930 కు సమచారం అందించాలని అన్నారు. దేశ భవిష్యత్తు ను నిర్ణయించే యువత గంజాయి, మాదక ద్రవ్యాలకు అలవాటు పడి తమ విలువైన భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దు అని వాటికి అలవాటు పడిన యువత డబ్బు కోసం నేరాల వైపు వెళ్ళి




విలువైన భవిష్యత్తు ను నాశనం చేసుకుంటున్నారు అని అన్నారు.గ్రామం లో ఎవరైనా గంజా,ఇతర మాదక ద్రవ్యాలు వాడుతున్న, సరపరా చేస్తున్నట్లు గుర్తించిన పోలీస్ వారికి సమచారం అందించాలని అన్నారు. చట్టాలను అధిగమిస్తే చట్టపరంగాకఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కానిస్టేబుల్ అశోక్, రాజా కుమార్, సుమంత్ రెడ్డి, హోమ్ గార్డ్ గోపాల్ పాల్గొన్నారు.

# కూలిపోయే దశలో ఉన్న ఇండ్లను పంచాయతీ కార్యదర్శులు గుర్తించాలిలి

**ఎల్లారెడ్డిపేట ,ఆగస్టు 4 (ప్రజా జ్యోతి):** బొప్పపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొండ రమేష్ గౌడ్.



గ్రామాలలో కూలిపోయే దశలో ఉన్న పాత ఇండ్లను గ్రామ పంచాయతీ కార్యదర్శులు గుర్తించాలని, క్షేత్ర స్థాయిలో గుర్తించి అట్లాంటి ఇండ్లలో ఉంటున్న వారి కోసం పునరావాస కేంద్రాలకు తరలించాలని ప్రజల ప్రాణాలు పోతే ప్రభుత్వం, అధికారులు నైతిక భాధ్యత వహించాలని బొప్ప పూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొండ రమేష్ గౌడ్ అన్నారు. గత ఏడాది కూలిన ఇండ్లకు కూడా నష్టపరిహారం ఇవ్వలేదని కూలిన ఇండ్లను పరిశీలించిన రికార్డులు అధికారుల వద్ద ఉన్నాయని వారికి కూడా నష్టపరిహారం ఇప్పించాలని కొండ రమేష్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

# అంతర్ జిల్లా ఘరానా దొంగ అరెస్ట్

**18 తులాల బంగారం,164 తులాల వెండి**

**రూ.1,లక్ష నగదు స్వాధీనం**




**కరీంనగర్ క్రైం, ఆగస్టు 04 ,ప్రజాజ్యోతి:** తాళం వేసిన ఇండ్లనే టార్గెట్గా చేసుకొని వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా ఘరానా దొంగ టేకు చిరంజీవి (22)తో పాటు దొంగిలించిన సొత్తు కొనుగోలు చేసిన వ్యక్తిని కరీంనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు,సోమవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం వివరాలను వెల్లడించారు.నిజాంబాద్ జిల్లా కమ్మరపల్లి గ్రామంనికి చెందిన టేకు చిరంజీవి అను అతను కరీంనగర్,నిజామాబాద్ జిల్లాల్లోని వేర్వేరు గ్రామాల్లో దొంగతనాలకు పాల్పడ్డాడు.టేకు చిరంజీవి (22) హార్వెస్టర్ డ్రైవర్గా పనిచేస్తూ జల్సాలకు అలవాటు పడ్డాడు.సులువుగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఇతను పగలంతా తాళం వేసిన ఇళ్లను గుర్తించి, రాత్రిపూట చోరీలకు పాల్పడుతున్నాడు.ఇతను తన మారుతి ఫ్రాంక్స్ కారు టిజి-16-ఏ-7015లో కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లోని వేర్వేరు గ్రామాల్లో దొంగతనాలు చేసినట్లు అంగీకరించాడు.నిజామాబాద్ జిల్లా వేల్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పచ్చల నడ్కుడ గ్రామంలో 66 గ్రాముల బంగారం,కరీంనగర్ జిల్లాలోని గన్నేరువరం మండలంలో ఒక ఇంట్లో 4 తులాల వెండి గొలుసులు, రూ. 5,000/- నగదురామడుగు మండలం, శానగర్ గ్రామంలో 5 తులాల బంగారు హారం,మానకొండూరు మండలం గంగిపల్లి గ్రామంలో ఒక తులం బంగారు చైన్, 6 తులాల వెండి, 30,000/- నగదు,తిమ్మాపూర్ మండలం, పోరండ్ల గ్రామంలో ఏకంగా మూడు ఇళ్లలో చోరీలకు పాల్పడి సుమారు 2.75 తులాల బంగారం, 20 తులాల వెండి, రూ. 1,65,000/- నగదు,చిగురుమామిడి మండలం, బొమ్మనపల్లి గ్రామంలో ఒక బంగారు షాపుతో సహా మూడు చోట్ల దొంగతనం చేసి సుమారు 5.5 తులాల బంగారం,90 తులాల వెండి చోరీ చేసాడు,గన్నేరువరం మండలం, చీమలకుంటపల్లి గ్రామంలో 3 తులాల బంగారం, 25 తులాల వెండి చోరీ చేశాడు.స్వాధీనం చేసుకున్న వస్తువుల్లో మొత్తం 18 తులాల బంగారం, 164 తులాల వెండి, రూ. 1,00,000/- నగదు, ఒక మొబైల్ ఫోన్, దొంగతనాలకు ఉపయోగించిన మారుతి ఫ్రాంక్స్ కారు, ఇనుప రాడ్లు, గ్లౌజులు వంటి పరికరాలను స్వాధీనం చేసుకున్నారు.కమీషనరేట్ పరిధిలో దొంగతనాల నివారణకు పోలీసులు నిఘా పెంచుతున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో కృషి చేసిన ఏసిపి వెంకటస్వామి, సి.సి.ఎస్ ఏసిపి జాన్ నర్సింహులు, తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సదన్ కుమార్, సి.సి.ఎస్. ఇన్స్పెక్టర్ ప్రకాష్, ఎల్.ఎం.డి. ఎస్సై శ్రీకాంత్ క్రైమ్ పార్టీ కానిస్టేబుల్ నరేష్, జైపాల్ , సీసీఎస్ కానిస్టేబుళ్లు రాజశేఖర్ , వేణుగోపాల్, అనిల్, అవినాష్ లను కరీంనగర్ పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా పోలీస్ అభినందించారు.

## ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి




**జమ్మికుంట, ఆగస్టు04 ( ప్రజాజ్యోతి ):** విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 5న కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు కోరారు. సోమవారం ఇల్లందకుంట జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. డిటిఎఫ్ మండల అధ్యక్షుడు సార్ల సంపత్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ బదిలీల ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని, పీఆర్సీని ప్రకటించి అమలు చేయాలన్నారు. పెండింగ్ డీఏలను , జిపిఎఫ్ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, సీపీఎస్ ను రద్దుచేసి, ఓపీఎస్ ను అమలు చేయాలని కోరినారు. ఇల్లందకుంట మండల డిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ వేణు మాట్లాడుతూ 317 జీఓ వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులందరినీ వారివారి సొంత జిల్లాలకు పంపించాలని, ఉద్యోగ విరమణ పొందినఉపాధ్యాయులందరికీ పెన్షనరీ బెనిఫిట్స్ ను వెంటనే చెల్లించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు జీఓ 25 ను సవరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ మండల అధ్యక్షులు సార్ల సంపత్ ,ప్రధాన కార్యదర్శి సిహెచ్ వేణు, జిల్లా కౌన్సిలర్ సమ్మిరెడ్డి, ఇల్లందకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయప్రకాష్, ఉపాధ్యాయులు శంకర్, సత్యం, సురేష్, అన్నపూర్ణ, రాధికా రాణి,ఐలయ్య, లక్ష్మణాచారి, నీలిమ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష

**చొప్పదండి, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి):**
చొప్పదండి శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో బుధవారం రేకుర్తి కంటి ఆసుపత్రి వారిచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ ఒక ప్రకటనలో తెలిపింది. కంటి పరీక్ష చేసి ఆపరేషన్కు అవసరమున్న పేషెంట్లను క్లబ్ తరఫున వాహనంలో తీసుకువెళ్తామని చెప్పారు. పరీక్షలు చేయించుకునేవారు చొప్పదండి లయన్స్ క్లబ్ వారిని సంప్రదించాలని కోరారు.

## పోచమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణ యంత్ర ప్రతిష్ట

**కోనరావుపేట: ఆగస్టు.4(ప్రజా జ్యోతి):**



కొలనూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ ఆలయ పునర్నిర్మాణ యంత్ర ప్రతిష్టపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు అతని వెంట కొలనూర్ సింగిల్ విండో చైర్మన్ సంకినేని రామ్ మోహన్ రావు మాజీ సర్పంచ్ గణేష్ తాళ్లపల్లి సతీష్ గౌడ్ మెరుగు శ్రీనివాస్ సంపత్ రావు దుర్గారావు విజయ్ వెంకట్ సాయి ఉన్నారు.

## బిజెపి కార్యకర్తల సమ్మేళన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### బిజెపి మండల అధ్యక్షుడు చిలువేరి సంపత్ కుమార్

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 4:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎంబి గార్డెన్ లో ఈనెల 5 మంగళవారం మధ్యాహ్నం జరిగే బిజెపి పార్టీ కార్యకర్తల సమ్మేళన కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు సుమారు 11 గంటలకు గంటలకు




మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి సభకు బయలుదేరనున్నట్లు ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి మండలంలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## రౌతు రేష్మిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఉపాధ్యాయులు

**ముత్తారం ఆగస్టు, 04 (ప్రజా జ్యోతి):**
మండల కేంద్రానికి చెందిన రౌతు రేష్మిత ముత్తారం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న అమ్మాయి ఇటీవల గుండెకు సంబంచిన సమస్యతో బాధపడుతూ మరణించగా రౌతు రేష్మిత కుటుంబ సభ్యులను ఉపాధ్యాయులు పరామర్శించరు. ఈ సందర్బంగా ముత్తారం మండలానికి సంబంచిన ఉపాధ్యాయులందరూ కలసి రౌతు రేష్మిత కుటుంబానికి 26,000 రూపాయలను తమ వంతు సహాయంగా మృతురాలి తండ్రి రౌతు రాజు కు ఆర్థిక సహాయన్ని అంద చేశారు. ఆర్థిక



సహాయాన్ని అందించిన ఉపాధ్యాయులకు రౌతు రాజు కృతజ్ఞతాలు తెలియజేసారు..

## సింగరేణి యాజమాన్యం వెంటనే లాభాల ప్రకటించాలి

### గుర్తింపు సంఘం తీరుతో కార్మికుల్లో అసహనం - సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్




**గోదావరిఖని , ఆగస్టు 4(ప్రజా జ్యోతి):**
2024బి25 ఆర్థిక సంవత్సరం సింగరేణి యాజమాన్యం లాభాల వాటాను ప్రకటించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్,సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి,డిప్యూటీ జనరల్ సెక్రెటరీ నాగరాజు గోపాల్ డిమాండ్ చేశారు.సోమవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని శ్రామిక భవన్ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాజమాన్యం ఇప్పటివరకు సంస్థకు వచ్చిన లాభాలను ప్రకటించడానికి వెనుకడుగు వేస్తుందని,కంపెనీలో రాజకీయ జోక్యం పెరిగి నిధుల దుర్వినియోగం అవుతుందని వాపోయారు.ఆర్థిక పరిస్థితి కార్మికులకు తెలిపాల్సిన బాధ్యత యాజమాన్యం పై ఉందన్నారు.వెంటనే సంస్థకు వచ్చిన లాభాలను కార్మికులకు తెలుపాలని డిమాండ్ చేశారు.గత సంవత్సరం సంస్థ అభివృద్ధి కోసం పక్కన పెట్టిన నిధులతో ఏం చేశారో కార్మికులకు చెప్పాలని,రాజకీయ జోక్యాన్ని సంస్థలో తగ్గించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.ఎన్నికలలో గెలిచి సంవత్సరం నర గడిచినప్పటికి గుర్తింపు సంఘం ఏ ఒక్క స్ట్రక్చర్ కమిటీపై స్పష్టమైన ఆదేశాలు ఇప్పించలేక పోయిందని విమర్శించారు.కార్మికులు వెంటిలేషన్ సమస్యతో సరైన రక్షణ పరికరాలు లేకుండా పని చేస్తూ ఒత్తిడికి గురవుతున్న గెలిచిన సంఘం ఓడిన సంఘాల వలె వినతి పత్రాలు ఇస్తూ కాలయాపన చేస్తుందని ఆక్షేపించారు.యాజమాన్యం ఉత్పత్తి,రక్షణ ధ్యేయంగా పనిచేయాలని,రక్షణ కోసం మరిన్ని నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు.గుర్తింపు సంఘం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్ట్రక్చర్ సమావేశాలలో మాట్లాడమని చెబుతున్న సొంతింటి కల,క్యాడర్ స్కీములు మారుపేర్ల కమిటీలు అసలు ఏర్పడ్డాయా లేదా ఆ కమిటీలలో ఎవరెవరున్నారు గుర్తింపు సంఘం కార్మికులకు వివరించాలని డిమాండ్ చేశారు.మెడికల్ బోర్డులో 9 నెలలుగా ఎలాంటి మందులు వేతనం చెల్లించకుండా హైయర్ రిఫరల్ పేరుతో పక్కకు పెట్టి తాజాగా జరిగిన మెడికల్ బోర్డులో వారికి ఫిట్ ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.వారిని మళ్లీ బోర్డుకు పిలిచి పరీక్షలు నిర్వహించాలన్నారు.గత సంవత్సరం నుండి క్లారికల్ పరీక్ష నిర్వహించకపోవడంతో కార్మికులు అయోమయంలో ఉన్నారని దీనిపై యాజమాన్యం స్పష్టమైన వైఖరి తెలుపాలని,నైనీ బ్లాకు డిప్యూటేషన్ పై పంపిన కార్మికులను వెనక్కు రప్పించి అక్కడ ప్రత్యేకమైన చేసే చేయాలని,యాజమాన్యం నూతనంగా తీసుకువచ్చిన ట్రాన్స్ఫర్ పాలసీని సవరించి ఖాళీలు ముందుగా తెలోపాలను,ట్రాన్స్ఫర్లకు అప్లికేషన్ అనుమతించాలన్నారు. గుర్తింపు సంఘం అలసత్వాన్ని ఆసరాగా తీసుకొని యాజమాన్యం చేస్తున్న విధానాల వల్ల కార్మికుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని,కొన్ని గనులలో అధికారులను ఇప్పటికీ డిప్యూటేషన్ పై నడుపుతుండడం వలన వారు సరైన దృష్టి పెట్టలేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఈ సమావేశంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ స్టేట్ ట్రెజరర్ వైవి రావు,సిఐటియు పెద్దపల్లి జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు,ఆర్జీవన్ అధ్యక్ష కార్యదర్శులు ఆరేపల్లి రాజమౌళి,మెండె శ్రీనివాస్,ఆర్జీ-2 అధ్యక్ష కార్యదర్శులు బానోతు వినయ్,కుంట ప్రవీణ్,అర్జీ-3 కార్యదర్శి డి.కొమురయ్య,శ్రీరాంపూర్ బ్రాంచ్ అధ్యక్షులు జి బాలాజీ,చంద్రశేఖర్,మందమర్రి బ్రాంచ్ అధ్యక్షులు ఎస్.వెంకటస్వామి,కొత్తగూడెం బ్రాంచ్ కార్యదర్శి ఉదయగిరి శ్రీనివాస్,మణుగూరు బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణరావు,రత్నం,భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి రాజన్న పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన పద్మశాలి సేవా సంఘం నాయకులను సత్కరించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**రాయికల్, ఆగస్టు,4, (ప్రజాజ్యోతి):** జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ని వారి నివాసంలో కలిసిన నూతనంగా ఎన్నికైన రాయికల్ పద్మశాలి సేవా సంఘం నూతన కార్యవర్గ సభ్యులు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి అభినందించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో రాయికల్ మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు, పద్మశాలి సంఘం అధ్యక్షులు భోగ రాజేశం ,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్, ఉపాధ్యక్షులు దాసరి గంగాధర్, కోశాధికారి ఆడెపు నరసయ్య, నాయకులు మోర రామ్మూర్తి



,అనుమల్లా చంద్ర తేజ, దాసరి శ్రీనివాస్ ,కట్టేకోల భాస్కర్ ,తాటిపాముల విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు

## ఆగస్టు 1 వ తేదీ నుండి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు

**కోరుట్ల ఆగస్ట్ 04 ప్రజాజ్యోతి ప్రతినిధి:** ప్రస్తుతం తల్లిదండ్రులు తమ బిడ్డలకు అత్యుత్తమ సంరక్షణను అందించడంలో అనేక సవాలను ఎదుర్కొంటున్నారని ప్రసవం అలాగే ప్రసవానంతర కాలంలో పిల్లల కోసం కొనసాగుతున్న సంరక్షణ కూడా చాలా ముఖ్యమైనదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంగన్వాడి సెంటర్లలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సోమవారం 33 వ వార్డు లో గల అంగన్వాడి సెంటర్లో ఆడపడుచులకు శ్రీమంతాలు చిన్న పిల్లలకు అన్నప్రాసన చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత, పట్టణ కాంగ్రెస్ పార్టీ సహాయ కార్యదర్శి ఎంబేరి




సత్యనారాయణ, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షురాలు ఏం సాయిస్వరి, సూపర్వైజర్ ఏ భారతి, అంగన్వాడి టీచర్ జయ, నీలిమ, 33వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చిటిమెల్లి రంజిత్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సమస్యలతో ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి

**మల్యాల,ఆగస్టు 04, ప్రజా జ్యోతి:** వ్యాపారంలో నష్టం వచ్చిందని మనస్థాపనతో ఒక వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం మల్యాల లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మల్యాల కు చెందిన ముకుందు ఆది రెడ్డి(తండ్రి చంద్రయ్య) గతంలో బస్సుల ,లారీలా బిజినెస్ చేస్తూ జీవనాన్ని కొనసాగించేవాడు.గతకొన్నిరోజులక్రితంతానుచేస్తున్నవ్యాపారంల ోనష్టాలురావడంతోమానసికంగాబాధపడుతుండేవాడు. ఇదే విషయాన్ని మనసులో పెట్టుకొని ఆదివారం అందరూ పడుకున్నాక గదిలోని సీలింగ్ ఫ్యాన్ కి బ్లూ కలర్ లుంగితో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వేకువ జామున మృతుని భార్య లేచి చూసేసరికి ఉరివేసుకున్నట్టు కనిపించాడు. వెంటనే కుటుంబ సభ్యులు జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు ఆదిరెడ్డి చనిపోయాడని నిర్ధారించారు. మృతుడికి ఇద్దరు కుమారులు కాగా పెద్ద కుమారుడైన విక్రమ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు మల్యాల



ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు.

# శ్రీలత క్రియేషన్స్ బోటిక్ లో హునర్ ఆన్లైన్ కోర్సెస్ ప్రారంభం

**జగిత్యాల, ఆగస్టు04,(ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణం బ్రాహ్మణవాడలోని శ్రీలత క్రియేషన్స్ బోటిక్ లో హునర్ ఆన్లైన్ కోర్సెస్ బ్రాంచి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దావసంత సురేష్ ప్రారంభోత్సవం చేశారు. భారతదేశంలోని మహిళలను ఆత్మ నిబ్బరంగా మార్చేందుకు ఒక అద్భుతమైన ప్రయత్నంగా, నిష్ట యోగేష్ ప్రారంభించిన హునర్ ఆన్లైన్ కోర్సెస్ ఒక నూతన విజయ పదం వైపు, అడుగు లు వేస్తుంది అనడంలో అతిశయోక్తి





లేదు.ఈ సందర్భంగా దావసంత సురేష్ మాట్లాడుతూ మహిళలు ప్రస్తుతం అన్ని రంగాలలో ముందుండాలని,అన్నారు. ఈనాటి కార్యక్రమంలో హైదరాబాదు ను పాక్స్ చైర్మన్ పి. మహిపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ జయ శ్రీ రఘు, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం శ్రీదేవి, జిల్లా వజ్రమాల, శ్రీలత, శ్రీష్మ, శ్రీ నిష్ఠ, కొండూరి కళ్యాణ్ కస్తమర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటికి భూమిపూజ చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**జగిత్యాల,ఆగస్టు 4,(ప్రజాజ్యోతి):** జగిత్యాల రూరల్ లక్ష్మీపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి. జీవన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తోనే ఇంటి సౌకర్యం గత 10 సంవత్సరాల నుండి ఒక్క ఇళు నిర్మించలేదు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లోకి రాగానే నిరుపేదలకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు చేబడుతుంది అని అన్నారు.లబ్దిదారులు అందరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తొందరా ఇంటి నిర్మాణం మొదలు పెట్టలాని జీవన్ రెడ్డి అన్నారు.

# నేడు పుత్రదా ఏకాదశి

## ఎపుత్రదా ఏకాదశి అనేది సంతాన ప్రాప్తి కోసం ఒక పవిత్ర వ్రతం.

## లక్ష్మి నరసింహ స్వామి ఉపసకులు అరుట్ల పూర్ణచంద్ర చార్యులు


**జగిత్యాల, ఆగస్ట్ 04, ప్రజాజ్యోతి:**శ్రావణ మాసంలో శుక్లపక్షంలో వచ్చే ఏకాదశిని పుత్రదా ఏకాదశి అని పిలుస్తారు అని లక్ష్మి నరసింహ స్వామి ఉపసకులు వివరిస్తూ ఈ ఏకాదశి విష్ణుమూర్తికి చాలా ప్రీతికరమైనదిఅని ఈ పవిత్రమైన రోజున ఉపవాసం ఉండి, వ్రతం ఆచరిస్తే సంతానం లేని వారికి పుత్ర సంతానం కలుగుతుందని పురాణాలు చెబుతున్నాయి అని అన్నారు.పుత్రదా ఏకాదశి కథ: భవిష్య పురాణం ప్రకారం.పూర్వం మహిజిత్తు అనే రాజు ప్రజలను సిరిసంపదలతో ఆనందంగా పాలించేవాడు. కానీ అతనికి సంతానం లేకపోవడంతో బాధపడేవాడు.



ఆ రాజుకు సంతానం కలగాలని ప్రజలు కూడా పూజలు చేసేవారు.ఒకసారి లోమశుడు అనే మహర్షి దగ్గరకు ప్రజలు వెళ్లి, తమ రాజుకు సంతానం కలగడానికి ఏ వ్రతం చేయాలో అడిగారు. అప్పుడు మహర్షి, "శ్రావణ మాసంలో వచ్చే శుక్ల ఏకాదశిని నిష్ఠగా ఆచరిస్తే పుత్ర సంతానం కలుగుతుంది" అని చెప్పాడు.మహర్షి మాట ప్రకారం, రాజు మరియు రాణితో పాటు ప్రజలు కూడా ఈ ఏకాదశి వ్రతాన్ని ఆచరించారు. ఆ వ్రత ఫలంగా రాజుకు పుత్ర సంతానం కలిగింది. అప్పటి నుంచి ఈ ఏకాదశిని పుత్రదా ఏకాదశిగా పిలుస్తున్నారు అని వివరించారుఈ వ్రతం ఆచరించే విధానం తెలియ పరుచుచు పుత్రదా ఏకాదశి వ్రతం ఆచరించే వారు ఈ క్రింది పద్ధతులను పాటించాలి: లి దశమి రాత్రి నుంచి ఉపవాసం: దశమి రోజు రాత్రి నుంచే ఉపవాసం ప్రారంభించి, ఎలాంటి ఆహారం తీసుకోకుండా ఉండాలి.ప్రత్యేక పూజలు: ఏకాదశి రోజున విష్ణుమూర్తికి ప్రత్యేక పూజలు చేయాలి. దేవాలయ సందర్శన:విష్ణుఆలయాన్నిసందర్శించి,భక్తిశ్రద్ధలతోప్రార్థనలుచేయాలి.ఉప వాసంవిరమించడం:సూర్యాస్తమయం తర్వాత ఉపవాసాన్ని విరమించి, భోజనం చేయవచ్చు అని అన్నారు.ఈ విధంగా పుత్రదా ఏకాదశి వ్రతాన్ని ఆచరించడం వల్ల సంతానం లేనివారికి సంతానయోగం కలుగుతుందని భవిష్య పురాణం చెబుతోంది అని తెలిపారు.

# కొడిమ్యాల ఏపిఎం గా మల్లేశం బాధ్యతలు స్వీకరణ

**కొడిమ్యాల,ఆగస్ట్ 04,(ప్రజాజ్యోతి):**కొడిమ్యాల మండల మహిళ సమైక్య ఏపిఎం గా మల్లేశం సోమవారం బాధ్యతలు చేపట్టారు.ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఏపిఎం ల బదిలీల్లో భాగంగా ఎల్లారెడ్డిపేట మండలం నుండి కొడిమ్యాల మండలంకు బదిలీ అయ్యారు.మండల సమైక్య పాలకవర్గ సభ్యులు,సీసీ లు,వివోఏలు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.



## పాస్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**కొడిమ్యాల,ఆగస్ట్ 04,(ప్రజాజ్యోతి):**
మండల పాస్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని చొప్పదండి నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పర్లపల్లి ఏలీయా,జిల్లా అడక్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా బొల్లుమల జీవన్ ఇండియా,ఉపాధ్యక్షుడుగా కొత్తూరి రత్నం,ప్రధాన కార్యదర్శిగా బల్ల అబ్రహం,కోశాధికారిగా అహరోను,సహాయ కార్యదర్శిగా ఎలీషా,కార్యవర్గ సభ్యులుగా స్టీఫెన్,జాన్ పాల్ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడక్ కమిటీ సభ్యులు దయానంద్,ప్రభు చరణ్,డేవిడ్ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**టేకుమట్ల ఆగస్టు 4 ప్రజాజ్యోతి న్యూస్:**
మండల కేంద్రానికి చెందిన మారుతి ఫ్యాషన్స్ బట్టల షాప్ ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురిఅయ్యి సర్వం కోల్పోగా,మారుతి ఫ్యాషన్స్ యాజమని గడదాసి శ్రీనివాస్ కుటుంబానికి మేముఉన్నాం అంటూ టేకుమట్ల మండల కేంద్రానికి చెందిన వర్తక%ు%వాణిజ్య సంఘం అధ్యక్షులు బొడ్డు సదానందం,స్థానిక ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో150,000/- ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోవడమే మానవత్వం అని, కోల్పోయినాను అని బాధ పడకుండా,కృంగి పోకుండా ఉండాలని భవిష్యత్తులో ఏవిధమైన సహాయం కావాలన్న అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పొలాల సరోత్తంరెడ్డి,మాజీ ఎంపీటీసీ ఆది సునీత రఘు,మాజీ ఉప సర్పంచ్ నిమ్మల స్వామి,రేణుకుంట్ల శ్రీధర్,కొయ్యల చిరంజీవి,అంబాల పైడి,తోట మహేందర్, వద్నలమహేందర్,మండల రాజేందర్ రెడ్డి, ఎంబాడి రాజేందర్, పాలకుర్తి శివ,కొడగాని మహేందర్,బొల్లు సరోత్తంరెడ్డి,మేకల సదయ్య,కటకం విజయ్,ఆకోజు వేణు,తోట గట్టయ్య,అంబాల రమేష్ కటుకోజుల అశోక్,శ్రీధర్,మంచాల రాజు,రామ్ రాంచందర్,మేకల అశోక్,వైనాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి

### మహాదేవుడికి మారేడు దళముల పూజ

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 04:**గణపురం మండలం ధర్మరావుపేట లో శ్రావణమాసం శుక్ల పక్షం దశమి సోమవారం పర్వదిన సందర్భంగా శ్రీ ఉమామహేశ్వరసేవ సమితి ఆధ్వర్యంలో శివుడికి అత్యంత ప్రీతికరమైన మారేడు దళములను సేకరించి ఆలయ పూజారులు లంక కిషన్ శర్మ చే బిల్వపూజ స్వామి వారికి జరిపించారు..శ్రావణమాస రెండవ సోమవారం అయినందునా భక్తులు మహా దేవుడికి చందన అభిషేకం అర్చనలు చేయడం...వచ్చిన భక్తులకు ఆశీర్వచనం తో పాటు తీర్థ ప్రసాదాలు అందించారాని సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు. పూజ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాచకొండ లావణ్య గోపాల్ మాజీ సింగిల్ విండో డైరెక్టర్ ఆరెందల శంకరయ్య మున్నూరు కాపు సంఘం నాయకులు బాపని సాంబయ్య శ్రీలక్ష్మి వెంకటేశ్వర ఏజన్సిస్ దూడ సతీష్ కుమార్ సేవ కమిటీ సభ్యులు దూలం శంకర్ బెనికి రాజు సింగం రాజవిరు గందె ప్రకాష్ మాదారవు వెంకటేశ్వర్లు ఆకుల స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## పలువురి కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే జీఎస్సార్

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 04:**
సోమవారం గణపురం మండలం గాంధీనగర్ గ్రామంలో మరణించిన కీర్తి శ్రీకాంత్ కుటుంబాన్ని గత కొంత కాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న పల్లెబోయిన భద్రయ్యను తమ ఇంటికి వెళ్లి పరామర్శించిన భూపాలపల్లి శాసనసభ్యులు **శ్రీ గండ్ర సత్యనారాయణ రావు** ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి వెంట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆగస్టు 6న దివ్యాంగుల మహా గర్జనకు...జగిత్యాలకు మందకృష్ణ మాదిగ రాక

### మ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సురుగు శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఆసంగేపు ముత్తు

**బీర్ పూర్, ఆగస్టు 4, (ప్రజాజ్యోతి):**
బీర్ పూర్ మండలం తుంగూర్ గ్రామంలో దివ్యాంగుల నాయకులు చిర్నేని శ్రీనివాస్, శీలం రాజన్న ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ కార్యదర్శి సంగేపు ముత్తు హాజరై మాట్లాడుతూ.. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ దారులు అందరికీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని, హామీ ఇచ్చి ఇప్పటివరకు పెంచకపోవడాన్ని నిరసిస్తూ.. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఆగస్టు 13న చలో హైదరాబాద్ దివ్యాంగుల మహాగర్జన విజయవంతం చేయడంలో భాగంగా ఆగస్టు 6న జగిత్యాల ఎల్ జి గార్డెన్ లో దివ్యాంగుల మహా గర్జన నిర్వహించడం జరుగుతుందని ఈ సభకు మందకృష్ణ మాదిగ వస్తున్నారని ఈ సభను వృద్ధులు వికలాంగులు ఒంటరి



మహిళలు ఇతర పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బొల్లి అనిల్, నియోజికవర్గ కో ఇంచార్జి పొడేటి సునీల్, మండల అధ్యక్షులు సుద్దాల తిరుపతి పెన్షన్ దారులు, దివ్యాంగులు, వృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డే బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్

**జగిత్యాల టౌన్ ఆగస్టు 4 (ప్రజా జ్యోతి ) :**
జిల్లాలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా, ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, ఐపీఎస్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 19 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.బాధితుల యొక్క ప్రతి



ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# జిల్లాలో బీజేపీ గాడిన పడేనా!

**పెద్దపల్లి :** భారతీయ జనతా పార్టీలో నెలకొన్న వర్గ విభేదాలు, నేతల ఒంటెత్తు పోకడలతో క్షేత్రస్థాయిలో ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు. కొంత కాలంగా రాష్ట్ర స్థాయి నాయకత్వం జిల్లాపై దృష్టి సారించక పోవడంతో ఇక్కడి పార్టీ నేతలది



ఆడిందే ఆట, పాడిందే పాటలా మారిందనే అభిప్రాయం కార్యకర్తల్లో ఏర్పడింది. నెల రోజుల క్రితం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన ఎన్ రాంచందర్ రావుపై ఇక్కడి నాయకులు, కార్యకర్తలు పార్టీని గాడిన పెడతారనే ఆశలు పెంచుకున్నారు. మంగళవారం పెద్దపల్లి పట్టణంలో నిర్వహించనున్న బీజేపీ కార్యకర్తల సమ్మేళనానికి ఆయన హాజరవుతున్నారు. ఆయన రాక కోసం పార్టీ శ్రేణులు అన్ని ఏర్పాట్లు చేశారు. సుల్తానాబాద్‌లో ఆయనకు స్వాగతం పలికి పెద్దపల్లి వరకు బైక్ ర్యాలీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు ఎన్ఆర్ఐ నల్ల మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా తన అనుచరులతో బీజేపీలో చేరనున్నారు. జిల్లాలోని పార్టీలో నెలకొన్న పరిస్థితులపై కొందరు ద్వితీయ శ్రేణి నాయకులు రాష్ట్ర అధ్యక్షుడికి ఫిర్యాదు చేసేందుకు సన్నద్ధం అవుతున్నారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలోని పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. రెండో స్థానంలో బీఆర్ఎస్ నిలువగా బీజేపీ అభ్యర్థులు గట్టి పోటీ ఇవ్వలేకపోయారు. అనంతరం 2024 మేలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గోమాసె శ్రీనివాస్ రెండో స్థానంలో నిలిచారు. అసెంబ్లీ ఎన్నికల్లో చతికిలబడ్డప్పటికీ, పార్లమెంట్ ఎన్నికలకు వచ్చేటప్పటికీ పార్టీ పుంజుకున్నది. కానీ ఆ గాలిని కాపాడుకోలేక పోతున్నది. పెద్దపల్లి నియోజక వర్గంలో మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణా రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ వర్గాలు ఎవరికి వారుగా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. పార్టీ పదవుల విషయంలో పోటాపోటీగా వ్యవహరిస్తున్నారు. పదవులు ప్రకటించినప్పుడు ఆయా వర్గాలు ప్రెస్ మీట్లు పెట్టి విమర్శలకు దిగుతున్నారు. దీంతో ఆయా వర్గాలకు దూరంగా ఉన్న బీజేపీ కార్యకర్తలు, అభిమానులు ఇబ్బందులు పడుతున్నారు. పార్టీ బలోపేతం కంటే వర్గ పోరుకే ప్రాధాన్యం ఇస్తున్నారు. మంథని నియోజకవర్గంలో కూడా ఇటీవల విభేదాలు రచ్చకెక్కాయి. అక్కడి నియోజకవర్గ ఇన్‌చార్జి చంద్రుపట్ల సునీల్ రెడ్డి పార్టీ బలోపేతానికి పాటు పడడం లేదని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడం లేదని, ప్రజా సమస్యలపై పోరాటం చేయడం లేదని, ఆ నియోజకవర్గానికి చెందిన నాయకులు బహిరంగంగానే చెబుతున్నారు. ఇటీవల జిల్లా అధ్యక్షుడు సంజీవ్ రెడ్డితో భేటీ అయి సునీల్ రెడ్డిని నియోజకవర్గ ఇన్‌చార్జీ పదవి నుంచి తప్పించాలని విన్నవించడం గమనార్హం. రామగుండం నియోజకవర్గంలో కూడా ఇన్‌చార్జీ కందుల సంధ్యారాణికి పాత బీజేపీ నేతలతో పొసగడం లేదు. అక్కడ కూడా పార్టీ కార్యక్రమాలు అందరి నేతల సమన్వయంతో సాగడం లేదు. త్వరలో జరగనున్న సంస్థాగత ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయం తామేనని రాష్ట్ర బీజేపీ నాయకత్వం గొప్పలకు పోతున్నప్పటికీ, జిల్లాలో మాత్రం పార్టీ నాయకుల మధ్య సమన్వయం లేకుండా పోతున్నది. జిల్లా అధ్యక్షులు ఎవరు వచ్చినా కూడా పరిస్థితిలో మార్పు లేదు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ఇతర కార్యక్రమాలు, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకవెళ్లడంలో బీజేపీ జిల్లా నాయకత్వం విఫలం అవుతుందనే అభిప్రాయాలు సొంత పార్టీ కార్యకర్తల్లోనే నెలకొన్నాయి. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జిల్లాపై దృష్టిని సారించి నేతల మధ్య వర్గ విభేదాలకు తావు లేకుండా పార్టీని గాడిన పెట్టి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేందుకు పార్టీని సన్నద్ధం చేయాలని కార్యకర్తలు కోరుతున్నారు.